క్లుప్తంగా

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు నేడు ఇంటర్వ్యూలు

నేరేడుచర్ల : మున్సిపాలిటీ కార్యాలయంలో మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు సకాలంలో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని కోరారు.

బీఎస్పీ మండల అధ్యక్షుడిగా నేలమర్రి శ్యామ్



నడిగూడెం : మండల కేంద్రంలో బహుజన సమాజ్ పార్టీ మండల స్థాయి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడిగా రామాపురం గ్రామానికి చెందిన నేలమర్రి శ్యామ్‌ను ఎన్నుకున్నారు. శ్యామ్ మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని అన్నారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీను, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొండ భీమయ్య, నాయకులు కందుకూరు ఉపేందర్, పాతకొట్ల శ్రీనివాస్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోట పరిశీలన



నారాయణపురంలో ఆయిల్ పామ్ తోటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి శ్రీధర్

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రైతు రామకృష్ణారెడ్డి సాగు చేసిన ఆయిల్ పామ్ తోటను బుధవారం మండల వ్యవసాయాధికారి శ్రీధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎప్పటికప్పుడూ నూతన సాగు పద్ధతులను పాటించాలని సూచించారు. రైతులు వార్షిక, దీర్ఘకాలిక పంటలపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ చంద్రశేఖర్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ భూక్యా గోపాల్

పాలకవీడు : మండలంలోని జాన్‌పహాడ్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ భూక్యా గోపాల్, అందె రాజు రూ.75వేల విలువ గల దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి తమ లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ బుజ్జిమోతీలాల్, ఎంఈఓ చత్రునాయక్ ఉపాధ్యాయులు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

విద్యార్థుల, నిరుద్యోగుల ప్రాణాలతో చెలగాటం



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రాము

హుజూర్‌నగర్ : విద్యార్థుల, నిరుద్యోగుల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటమాడుతుందని యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆర్.రాము అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఇందిరా భవన్‌లో నిర్వహించిన పట్టణ యూత్‌కాంగ్రెస్ సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్లు లీకు కావడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పరీక్ష పేపర్లకు భద్రత కల్పించలేని చేతగాని ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులు, యువకులు, నిరుద్యోగులు ఏకం కావాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కె.రవీంద్ర, నాయకులు బాలశౌరి, వీరబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న గర్భిణికి అవసరమైన రక్తాన్ని దాత మట్టపల్లి గోపిచంద్ అందజేశారు. దీంతో బుధవారం అతనిని జనచైతన్య ట్రస్ట్ సభ్యులు అభినందించారు.

కార్మికుల ఆస్తుల జోలికొస్తే ఊరుకోం

హుజూర్‌నగర్ : సీఐటీయూకు చెందిన స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆ సంఘం జిల్లా నాయకుడు సోమయ్య కోరారు. బుధవారం హుజూర్‌నగర్‌లో నిర్వహించిన సీఐటీయూ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికుల ఆస్తుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పర్వతాలు, తిరపయ్య, శ్రీను, రాంబాబు, శాంతయ్య, వెంకటనారాయణ రవి, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత రోడ్లకు మహర్దశ



నడిగూడెం ఉర్దూ స్కూల్ వీధిలో నిర్మించిన రోడ్డు



సిరిపురం గ్రామంలో..

- సీసీ రహదారుల నిర్మాణానికి రూ. 2 కోట్ల నిధులు
- 80 శాతం పనులు పూర్తి
- ఆనందం వ్యక్తం చేస్తున్న ప్రజలు

నడిగూడెం : మండలంలోని పలు గ్రామాల్లో గత వారం రోజులుగా సీసీ రహదారుల నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి సీసీ రోడ్లు నిర్మిస్తుండడంతో గ్రామాలకు మహర్దశ పట్టింది. గతంలో పలు గ్రామాల్లోని రోడ్లు లోతైన గుంతలు, మురుగు నీరు వీధులలో నిల్వ ఉండడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే గ్రామాల్లోని అంతర్గత రహదారులలో నిత్యం ప్రమాదాలు జరుగుతుండేవి. దీంతో ప్రభుత్వం రోడ్లు నిర్మించి ఇబ్బందులు తొలగించింది.

నిధుల కేటాయింపు ఇలా..

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2022–23 ఏడాదికి గానూ మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.05 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో నడిగూడెంలో రూ.25 లక్షలు, బృందావనపురంలో ఐదు లక్షలు, కరివిరాలలో రూ.10 లక్షలు, కాగిత రామచంద్రాపురంలో రూ.25 లక్షలు, నారాయణపురంలో రూ.20 లక్షలు, సిరిపురంలో రూ.45 లక్షలు, వల్లాపురంలో రూ.15 లక్షలు, రత్నవరంలో రూ.20 లక్షలు, రామాపురంలో రూ.15 లక్షలు, తెల్లబల్లిలో రూ.25 లక్షలతో సీసీ రహదారులు నిర్మిస్తున్నారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయి.

ఎమ్మెల్యే కోట కింద రూ.33 లక్షలు..

కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ద్వారా నియోజకవర్గ అభివృద్ధి నిధుల కింద రూ.33 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో మండల పరిధిలో పలు గ్రామాలలో సీసీ రహదారులు, డ్రెయినేజీ నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించి, రహదారుల సమస్యను పరిష్కరించడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు తొలిగాయి



గతంలో మా వీధిలో లోతైన గుంతలు ఉండేవి. ఆ గుంతలలో నిత్యం వర్షపు నీరు చేరేది. రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉండేది. దీంతో గతంలో సీసీ రహదారి నిర్మించాలని అనేక సార్లు అధికారులను కోరాం. ఇటీవల సీసీ రహదారి నిర్మించడంతో ఇబ్బందులు తొలిగాయి.

– యెలుగూరి సంధ్య, నడిగూడెం

గతంలో వాగును తలపించేది



మా ఇంటి వెనుక ఉన్న వీధి వర్షాకాలంలో గతంలో వాగును తలపించేది. అలాగే ఇళ్లల్లోని మురుగు నీరు వీధిలోనే పారేది. ఇటీవల ప్రభుత్వం ఎనిమిది లక్షల రూపాయలతో సీసీ రహదారి నిర్మించడంతో ఇబ్బందులు తొలిగాయి.

– దున్నా గోపి, నడిగూడెం

బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

చిలుకూరు : బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపురంలో ఎమ్మెల్యే నిధులు రూ.30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తమ్మనబోయిన శంకర్, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం పరిశీలన..

చిలుకూరులో గురువారం ప్రారంభించనున్న బీఆర్‌ఎస్ పార్టీ నూతన కార్యాలయాలన్ని బుధవారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు కొండా సైదయ్య, నలబోలు శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దొడ్డా సురేష్‌బాబు, చైర్మన్లు జనార్దన్, వెంకటి, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, డీఎల్‌డీఏ డైరెక్టర్ నర్సయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, పాషా, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు పుట్టినిల్లు తెలంగాణ

కోదాడరూరల్ : సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ పుట్టినిల్లు అని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యాదవ్ అన్నారు. మంగళవారం రాత్రి మండల పరిధిలోని బీక్యాతండాలో జరిగిన పెద్దమ్మతల్లి జాతరలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, సర్పంచ్ బాణోతు అంబేద్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అన్నెం పెద్ద అంజిరెడ్డి, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.



కోదాడరూరల్ : బీక్యాతండాలో సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం



చిలుకూరు : నారాయణపురంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య

క్రీడలతో యువత ప్రతిభను వెలికితీయొచ్చు

గరిడేపల్లి : క్రీడలతో యువతలో ప్రతిభను వెలికితీయవచ్చని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వ క్రీడా ప్రాంగణాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా ఖాళీగా ఉన్న సమయంలో క్రీడల వైపు దృష్టి సారించాలన్నారు. ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. క్రీడా ప్రాంగణాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పోరెడ్డి శైలజారవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ వనజ, సర్పంచ్ సుందరి నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ మేకల శ్రవంతిశోభన్ బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



గడ్డిపల్లిలో క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుజాతాశ్రీనివాస్‌గౌడ్

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



హుజూర్‌నగర్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, హెచ్‌ఎం యతిపతిరావు, సీఆర్‌పీ సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని మేడారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.ఎల్లయ్య, ఉపాధ్యాయులు లింగయ్య, సతీష్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.



నేరేడుచర్ల : మేడారం ప్రాథమిక పాఠశాలలో..

దారి కోసం వాగ్వాదం



చిలుకూరు వెంచర్ వద్ద ఘర్షణ పడుతున్న ఇరువర్గాలకు చెందిన గ్రామస్తులు

చిలుకూరు: తమ వెంచర్‌కు ఏర్పాటు చేసిన గోడను కూల్చి పక్కన ఉన్న వెంచర్ల వారికి మద్దతు పలుకుతున్నారని ఆరోపిస్తూ పలువురు ఇళ్ల యజమానులు బుధవారం అధికారులు, సమీప రైతులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వెంచర్ చుట్టూ ఇళ్లు ఏర్పాటు చేసిన సమయంలో రక్షణగా గోడను ఏర్పాటు చేశారని, ఇప్పుడు సమీప రైతులు మా వెంచర్‌లో దారి తీస్తున్నారని ఆరోపించారు. దీనికి చిలుకూరు మండల పరిషత్ అధికారులు వారికి మద్దతు తెలుపుతూ అక్రమంగా గోడలను కూల్చుతున్నారని మండిపడ్డారు. ఈ విషయంపై వెంచర్‌లో ఉన్న పలువురు 100కు కాల్ చేయడంతో చిలుకూరు పోలీసులు సంఘటన స్థలం వద్దకు చేరుకుని సమస్యను సద్దుమణిగించారు. ఉన్నత స్థాయి అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

కాంగ్రెస్ హయాంలోనే గిరిజనులకు మేలు



సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించి, మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

కోదాడరూరల్ : కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనులకు మేలు జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని బీక్యాతండాలో పెద్దమ్మతల్లి జాతర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్యాన్స్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ పండుగలు మన సంప్రదాయాలకు ప్రతీకలన్నారు. కార్యక్రమంలో రేబల్లె సర్పంచ్ లక్ష్మీనరసింహామూర్తి, నాన్‌రాజ్, భాషా, నాగరాజు, సుభాష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

కార్మికుల శ్రమ కార్పొరేట్‌కు ధారాదత్తం

హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌ల పేరుతో అసంఘటిత కార్మికుల శ్రమను కార్పొరేట్ శక్తులకు ధారదత్తం చేస్తుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ఆరోపించారు. బుధవారం మండల పరిధిలోని లింగగిరిలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జోలికొస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలో జరిగే ధర్నాలో కార్మికులు, కర్షకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోషణబోయిన హుస్సేన్, గ్రామ అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, మండల ప్రధాన కార్యదర్శి షేక్ ముస్తాఫా, నయిం, గోపి, కవిత, నాగరాజు, వెంకటరమణ, వెంకటరెడ్డి, జానిమియా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చిన ఘనత టీడీపీదే



చిలుకూరు : చెన్నారిగూడెంలో ప్రచారం చేస్తున్న టీడీపీ నాయకులు

హుజూర్‌నగర్ : పేదలకు రూ.2లకే కిలో బియ్యం అందించి పేదల ఆకలి తీర్చిన ఘనత టీడీపీదేనని ఆ పార్టీ నాయకుడు ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం హుజూర్‌నగర్‌లో ఇంటింటికి టీడీపీలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గతంల టీడీపీ పార్టీ చేపట్టిన అభివృద్ధిపై కరపత్రాలను పంపిణీ చేశారు. సభ్యత్వాల నమోదు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.వెంకటేశ్వర్లు, ఎం.సైదులు, కె.కనకరత్నం, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నారిగూడెంలో ఇంటింటికి టీడీపీ

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో బుధవారం టీడీపీ నాయకులు ఇంటింటికి టీడీపీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ టీడీపీ పార్టీ సభ్యత్వాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి ప్రభాకర్, జనపనేని కృష్ణారావు, దొడ్డా గురవయ్య, శ్రీమన్‌నారాయణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

కోదాడఅర్బన్ : కోదాడలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా జరిగాయి. 7 పరీక్షా కేంద్రాలలో మొత్తం 2164 మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 2028 మంది విద్యార్థులు హాజరయ్యారని, 136 మంది గైర్హాజరు అయ్యారు. రేస్ కళాశాలలో 301 మంది విద్యార్థులకు 289 మంది, ఎంఎస్ కళాశాలలో 299 మందికి 282, కేఆర్‌ఆర్ కళాశాలలో 283 మందికి 266, సుగుణ కళాశాలలో 317 మందికి 280 మంది విద్యార్థులు హాజరయ్యారు. శ్రీవిద్యలో 314కు గాను 292, ఎస్వీ కళాశాలలో 336 మందికి 323, వాగ్దేవి కళాశాలలో 314 మందికి 296 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు.

నేరేడుచర్ల : నేరేడుచర్లలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 274 మంది విద్యార్థులకు గాను 256 మంది విద్యార్థులు హాజరు కాగా 18 మంది గైర్హాజరు అయినట్లు పరీక్షల చీఫ్ సుపరింటెండెంట్ ఎస్.మాధవి తెలిపారు.



కోదాడఅర్బన్ : సుగుణ కళాశాల వద్ద విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపిస్తున్న సిబ్బంది

ఫ్లయింగ్ స్క్వాడ్ ఆకస్మిక తనిఖీ

నడిగూడెం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాలల్లో బుధవారం జరిగిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలను జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ గుండుపల్లి శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్‌ఐ బాలునాయక్ ఉన్నారు. కాగా జూనియర్ కళాశాలలో 206 మంది విద్యార్థులకు 206 మంది, గురుకుల కళాశాలలో 242 మంది విద్యార్థులకు 227 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు.



నేరేడుచర్ల : పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు

కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలి

మోతె : బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేయాలని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కాన్షీరాం 89వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపేందర్, సాయి, రాజు, నవీన్ పాల్గొన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : కాన్షీరాం ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయలని బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బీఎస్పీ ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కందుకూరి ఉపేందర్, నాయకులు కందుకూరి శ్రీను, ముదిగొండ నాగయ్య, రాజేందర్, అజయ్, వీరబాబు, రంజిత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలో కాన్షీరాం జయంతిని బుధవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యుడు పిల్లుట్ల శ్రీను మాట్లాడారు. నియోజవర్గ ఇన్‌చార్జ్ కొండ భీమయ్య గౌడ్, కోశాధికారి పాతకొట్ల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్యామ్, నాయకులు మంజుల, కోటయ్య, వంశీ పాల్గొన్నారు.



నేరేడుచర్ల : సోమారంలో మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్

బహుజనులకు రాజ్యాధికారం అందించిన వ్యక్తి కాన్షీరాం

నేరేడుచర్ల : బహుజన సమాజ్‌వాది పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ సీఎం కాన్షీరాం జయంతిని బుధవారం మండలంలోని సోమారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్ కేక్ కట్ చేసి మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి సారిగా బహుజనులకు రాజ్యాధికారం అందించిన మహానీయుడు కాన్షీరాం అని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదపంగ ఉపేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, సురేష్‌బాబు, సతీష్, రాకేష్, సందీప్, విజయ్, ప్రవీణ్, రాజు తదితరులు ఉన్నారు.



చిలుకూరు : కేక్ కట్ చేస్తున్న బీఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్, నాయకులు

కంటి పరీక్షలు చేయించుకోవాలి



కోదాడ : 25వ వార్డులో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

కోదాడ : కంటి చూపు సరిగ్గా లేక ఇబ్బంది పడుతున్న వారు ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న కంటి వెలుగులో పరీక్షలు చేయించుకోవాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ మహేశ్వరరెడ్డి కోరారు. బుధవారం కోదాడ పట్టణ పరిధిలోని 25వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లద్దాలు, మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు బంకా వీరేంద్రనాథ్, నాయకులు చింతల నాగేశ్వరరావు, లింగయ్య, ఏఎన్‌ఎం కల్పన, సాయిబిందు, కె.రాధ, వరమ్మ, భవాని ఆర్పీ సునీత తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలో మొక్కలను సక్రమంగా పెంచాలి

చిలుకూరు : చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని బుధవారం జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అనంతరం గ్రామ నర్సరీని పరిశీలించారు. మొక్కలను సక్రమంగా పెంచాలన్నారు. ఎంపీఓ పాండు యాదవ్, గ్రామ కార్యదర్శి శోభన్‌బాబు, బిల్ కలెక్టర్ ధర్మయ్యగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరించిన డీపీఓ

హుజూర్‌నగర్‌రూరల్ : గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని డీపీఓ ఎస్.యాదయ్య కార్యదర్శులకు సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ సమస్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ డైరీని ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఎంపీడీఓ శాంతకుమారి, ఎంపీఓ మౌలాన, ఏపీఓ శైలజ, కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న డీపీఓ యాదయ్య

రామాయణం పాత్రలలో ఆకట్టుకున్న విద్యార్థులు

నేరేడుచర్ల : నేరేడుచర్లలోని ప్రగతి విద్యాలయంలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రామాయణంలోని ముఖ్య పాత్రలైన జనక మహారాజు, దశరథ మహారాజు, కౌసల్య, సుమిత్ర, కైకేయి, సీతారాముడు, లక్ష్మణుడు, భరత శత్రజ్ఞులు, హనుమంతుడు, సుగ్రీవుడు, జటాయువ్, కుంభకర్ణుడు, రావణుడు తదితర వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొప్పుల రంగారెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి తెలుగు పాఠ్యాంశాలలో భాగమైన రామయణ కథ సారాంశాన్ని విద్యార్థులకు సులువుగా అర్థమ్యేందుకే పాఠశాలలో శ్రీరామ పట్టాభిషేక మహోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



శ్రీరామ పట్టాభిషేక మహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

దేశానికి బీజేపీ పాలన ప్రమాదకరం



మాట్లాడుతున్న హుస్సేన్

హుజూర్‌నగర్‌రూరల్ : దేశానికి బీజేపీ పాలన ప్రమాదకరమని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని శ్రీనివాసపురంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక, కర్షక, రైతు సమస్యలపై హనుమకొండ నుంచి జన చైతన్య యాత్ర ప్రారంభం అవుతుందని ఈ నెల 25, 26 తేదీలలో హుజూర్‌నగర్‌కు చేరుకుంటుందని మండల వ్యాప్తంగా కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు తంగెళ్ల వెంకటచంద్ర, మాదూరి నర్సింహాచారి, గోపారాజు, పారుపల్లి శ్రీనివాసరావు, కృష్ణారావు, రామకృష్ణ, సంజీవరెడ్డి, శ్రీను, స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ : మండల పరిధిలోని బూరుగడ్డలో పార్థనబోయిన సైదమ్మ భర్త గత ఏడాది మృతి చెందారు. కాగా నామిని సైదమ్మకు టాటా ఏఐజీ బ్రాంచ్ మేనేజర్ పాలిశెట్టి సైదులుతో కలిసి సర్పంచ్ షేక్ సలీమారంజాన్ బీమా చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం ఆదెమ్మ, షేక్ అలీపాషా, మీగడ రాములు, మల్లయ్య, సైదులు, వెంకటయ్య, శోభ, మాధవి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలపై పాట చిత్రీకరణ

హుజూర్‌నగర్ : పేద ప్రజల కష్టనష్టాలు ఇతి వృత్తంగా ప్రజా చైతన్యం కోసం హుజూర్‌నగర్, పరిసర ప్రాంతాల్లో బుధవారం ప్రజా కళాకారుడు బాదె నరసయ్య పాట చిత్రీకరించారు. కార్యక్రమంలో కళాకారులు అభినవ్, చైతన్య, సుగుణ, వెంకటేశ్వర్లు, వీరస్వామి, మైబు తదితరులు పాల్గొన్నారు.